

# మామూలు కథ

## విహారి & శాంతి వాహన

మామూలు కథ !

"ఏమిటోనండి. ఈ కాలంలో ఏ కథ చదివినా మామూలు గానే వుంటున్నది"—

ఇలాంటి కామెంట్లు మామూలై పోయాయి మరీ యీ రోజుల్లో. రకరకాల పత్రికలు చదివే పాఠకులు వొకేరకపు కథలతో విసుగెత్తి మామూలుగా యిలాంటి వ్యాఖ్యానాలు చేయటం మొదలెట్టారు.

'ఇంతకీ ఏమిటండీ యీ మామూలు కథల గొడవ' అంటారా ?

ఫలానా పట్టణంలో వొక కాలేజీ. కో ఎడ్యుకేషన్ పద్ధతి అంతరించ లేదు కాబట్టి ఆ కాలేజీలో అమ్మాయిలూ, అబ్బాయిలూ



వుంటారు. అబ్బాయిలకొక రాజు. అమ్మాయిల కొక రాణి.'రాజు' వన్నీ కావ్యాలంకార సంగ్రహంలోని నాయక లక్షణాలైతే, అమ్మడు అచ్చు ప్రబంధ నాయిక. ఏదో సైకిల్ 'డాష్' తోనో, నాటకాల పోటీ తోనో, పుస్తకాల అభ్యర్థనతోనో బస్ స్టాప్‌లో పరిచయంతోనో ప్రారంభమౌతుంది వాళ్ళ ప్రణయగాథ. కాలేజీలో విద్యార్థుల గుసగుసలను, ఇంట్లో పెద్దవాళ్ళ రుసరుసలను లక్ష్యపెట్టక క్షణక్షణాభివృద్ధి పొంది తారాస్థాయి నందుకుంటుంది కథ. అక్కడో మలుపు. అమాంతం సుఖాంతం. ఇదొహ తరహా మామూలు కథ.

చిలకా గోరింకల్లాంటి నూతన దంపతులు. యూనివర్శిటీ వాళ్ళు కట్టబెట్టే అత్యధిక డిగ్రీలుంటాయి ఇద్దరికీ. సిటీలో వొంటరికాపరం ఆరంభిస్తారు. ఇద్దరికీ వ్యక్తిత్వాలు, ఆశయాలు, ఆశలు, ఆదర్శాలూ కూడా వుండటం సహజం. కాబట్టి నాగరికత పేరుతో స్వయం విహారాలు, అమ్మాయి ప్రవర్తన అబ్బాయికి నచ్చక పోవటం, ఏదేదో వూహించటం. అదీకాక పోతే మరో అనుమానం. దాంతో కుట్టేదో అనటం. మాటలమీద మాటలు విజృంభించి, చినికిచినికి గాలివానగా తయారవటం. ఇద్దరిలోనూ 'అహం' తగు మోతాదులో వుంటుంది కనుక, ఎవరూ మాటపడరు. చివరికి అమ్మాయి కాస్తా పుట్టింటికి చేరటం. ఇక్కడ అబ్బాయి స్నేహితుడో, అక్కడ అమ్మాయి శ్రేయోభిలాషో, వాళ్ళ తప్పుల్ని వాళ్ళు తెలుసుకునేలా చేయటం, అంతే. నూతన దంపతుల పునస్సమాగమంతో కథ కంచికి చేరుతుంది. (కంచికెందుకో ?) ఇదొహ రకం.

ఈమధ్య మరోరకం మామూలు కథలు యెక్కువైనై. వాటినిండా మాతృప్రేమలు, పితృప్రేమలు, మిత్ర ప్రేమలు మరేదో అనురాగం, త్యాగం గట్రా వుంటాయి.

ఇలా ఏకథ చూసినా మామూలుగానే కనపడుతూ వున్నది పాఠకులకు. ఈ శోచనీయమైన పరిస్థితికి కారకు లెవరో మరి ?

అసలు కథకు పైదంతా నాంది.

మీరు చదవబోయే 'మామూలుకథ'లో యిలాంటి సంఘటనలంటూ వుండనే వుండవు. ఈ 'మామూలు' అనే పదానికి అర్థమే వేరు. అలాంటి అపురూపమైన 'మామూలు' కథ వ్రాయటానికి మాకు చేతనైన రీతిగా సాహసం చేస్తున్నాం. ఆవధరించమని విజ్ఞులకు మనవి :

ఇది ప్రస్తావన.

ఇక, మాయెునర్పం బూనిన 'మామూలు కథ'కు కథన ప్రకారం బెట్టిదనిన —(కథలో కావ్యలక్షణాలేవీ వుండవు గాని భయపడి చదవటం ఆపేయకండి).

మనదేశంలోని అసంఖ్యాకమైన పల్లెపట్టుల్లో అదొకటి. పేరేమిటని అడగక్కర్లేదు. రైల్వేస్టేషన్లో దిగితే, తుమ్మల్లోని కాలిబాటన మూడుమైళ్లు ఆ వూరిదూరం. దేశవిదేశ రాజకీయాలు విచ్చలవిడిగా సంచారం చేసి ఆవూళ్లో రచ్చబండమీద ఉపన్యాసాలిచ్చే లచ్చయ్యగారి దగ్గఱకు చేరతాయని అనుకుంటూ వుంటారు — ఆ గ్రామ ప్రజలు.

లచ్చయ్యగారు ఆవూళ్ళో పుట్టి, ఆ వూరి చెఱువులోనే యీతలుకొట్టి, ఆవూరి బళ్లోకల్లా పెద్దడిగ్రీ ఐన ఐదోతరగతిపట్టా పుచ్చుకుని, స్వయంగా వొక ఎకరం పొలాన్ని పాతికచే గుణించి, 'మోతుబరి' అనిపించుకుంటున్న ఘనుడు.

అంతటి మహా ఘనత వహించిన లచ్చయ్యగారికి స్వవిషయాలు తప్ప మరేవీ

మీ మీ గ్రంథాలయాలకి
మీ కార్యాలయాలకి
అవసరమైన
అన్ని పుస్తకాలు
స్టేషనరీ సామానులు
మా వద్ద లభించును

ఏలూరురోడ్డు
విజయవాడ-2

ఇప్పుడే వెలువడ్డాయి !

| | |
|---|---|
| మానవ జీవితము - | 15.00 |
| గాంధి మహాత్ముడు | |
| చిగురించిన విలువలు - | 4.50 |
| మానవ మాత్రులు - | 5.00 |
| రక్త దీపాలు - | 5 00 |
| స్వాభిమాని - | 3.00 |
| పరాజిత - | 2.00 |
| నిజం కావలసినవలలు - | 2.00 |
| స్నేహాను బంధాలు - | 2.00 |
| నీవు నీ మెదడు - | 4.50 |
| శంబుకవధ - | 2.00 |
| శకుంతల (నాటకం) - | 2.00 |




తలకెక్కేవికాదు నాలుగేళ్ళ క్రితం వరకు. ఆ తర్వాతనయినా తప్పక యితర్లనిచూసి నేర్చుకుని, అలవాటు చేసుకున్నాడు రాజకీయ పరిజ్ఞానాన్ని, అంతతప్పక పోవటానికి కారణమేమిటంటే - ఆయన్ని అమాంతం ప్రజలంతా కలిసి బలవంతాన పంచాయితీ బోర్డు మెంబరుగా చేయటం, అలాంటి వాడ్ని అమాంతం అలా మెంబరుగా ఎందుకు చేశారో బహుశ ఆ ప్రజలకే తెలియాలి. అప్పట్నుంచి రాజకీయాలు ఆయన దగ్గఱ చేరటం మొదలెట్టాయి, దాంతోపాటే ఆయన రచ్చబండమీద వుపన్యాసాలివ్వటంకూడా మొదలెట్టాడు. ఈయనగారి రాజకీయాల ధోరణిని చూసి, తప్పదని అయనకి ప్రెసిడెంటుగిరీ కట్టబెట్టారు. వోటరు మహాశయులు గడచిన ఎన్నికల్లో. లచ్చయ్యగారు ఆ వూరి పంచాయితీ ప్రెసిడెంటు యిప్పుడు.

మొన్న మొన్నటి వరకూ వూరి పొలిమేర దాటి (నారుకొనుక్కురావటానికితప్ప) బయటకు వెళ్ళని లచ్చయ్యగారు యిప్పుడనేక పనులమీద పట్నానికి పోవాల్సి వచ్చింది. ఆయనకలాంటి అవసరంకలగటం వల్లనే, మాకీ కథ వ్రాసే అవకాశం కలిగింది,

ప్రెసిడెంటు కాగానే లచ్చయ్యగారికి గ్రామ ప్రజల అవసరాల్ని తీర్చాలనే సదభిప్రాయం కలిగింది. తొలి ప్రయత్నంగా వూళ్ళో రోడ్లు వేయించటానికి నిశ్చయించారు. దానికి ముందు జరపవలసిన పద్ధతుల్ని గురించి భోగట్టా సేకరించారు లచ్చయ్యగారు. ఆ ప్రకారం బోర్డు తీర్మానాల కాపీలను, సర్కారు ఉద్యోగికి పంపించాడు ఎస్టిమేట్లు వేయమని ప్రార్థిస్తూ లేఖను జతబరచి మరీ. నెల గడిచిందిగాని, సదరు వుద్యోగి నుంచి జవాబు లేదు. ఏదో పనిమీద పట్నానికి పోయిన లచ్చయ్యగారు ఆ వుద్యోగి ఆఫీసుకు వెళ్ళాడు...



మర్యాదలైన తర్వాత చెప్పాడు ఆఫీసరుగారు. "అదేమిటండీ వారం రోజుల క్రితమే మీ పనులు పూర్తిచేసి పంపానే" అని.

"రాలేదండీ" అని చూపులు ఆకాశానికి సారించారు లచ్చయ్యగారు. వాళ్ళ వూరి పోష్టు పంతులేమైనా గల్లంతు చేశాడేమోననే సందేహంతో.

ఉత్తరాలు రవాణాలో గల్లంతయినా, ఆ దోషం పోష్టుమాష్టరు పంతులుదేనని ఆ వూళ్ళో వాళ్ళందరి ఉద్దేశం, అదే అనుమానం లచ్చయ్యగారికీ కలిగింది.

ఈయనగారి వాలకాన్ని గమనించి, ఆఫీసరే అన్నాడు "మరేం ఫర్వాలేదండి. పల్లెటూరు కదూ. చేరేసరికి ఆలస్యంకావచ్చు. రేపో మాపో వస్తాయి కాని, వాటిని తీసుకుపోయి పెద్దింజనీరుగారి ఆఫీసులో అప్రూవు చేయించుకోండి."

"వారి ఆఫీసుకు స్వయంగా వెళ్ళాలంటారా ?" ధర్మసందేహం వెలిబుచ్చారు లచ్చయ్యగారు.

"చూడండి లచ్చయ్యగారూ. మీరు బొత్తిగా అమాయకులు. పైగా వ్యవహారాలు తెలియనివాళ్లు. వెళ్ళకపోతే యెలాగవుతాయండి పనులు ?"

వింతగా కళ్ళింతవి చేసి, నోరుతెఱిచారు లచ్చయ్యగారు.

ఒక్క క్షణం ఆగి ఆదోలా పెదవి విరిచి "నాకొంచెం పనుంది. సెలవిప్పిస్తారా" అంటూ లేచారు ఆఫీసరుగారు.

"చిత్తం.... వెళ్ళొస్తానండి." అనుకుంటూ బయల్దేరారు లచ్చయ్యగారు.

లచ్చయ్యగారు బయటకు రాగానే, వరండా స్తంభాని కానుకుని చుట్ట కాల్చుకుంటున్న జవాను చుట్ట ప్రక్కనపెట్టి లేచాడు. హడావిడిగా పైపంచె తలకుచుట్టుకుని, "వెళ్తున్నారా, ప్రెసిడెంటుగారూ ?" అంటూ లచ్చయ్యగారిని అనుసరించాడు.

రోడ్డుమీద కొచ్చారు యిద్దరూ.

"ఏఁవిఁటోనయ్యా. వారంరోజులనాడు పంపిన కాగితాలు యింతవరకూ చేరలేదు నాకు." యధాలాపంగా అన్నారు లచ్చయ్యగారు.

తమాషాగా నవ్వాడు జవాను కాశిం. "అరన్నీ అంతేనండీ. ఎవరొచ్చినా యింతే. చేసేసేనంటారు. అంతా అబద్ధమే అయ్యా. ఏదో అరి మామూలారికి వద్తేనే గాని కాగితంమీద కలమెట్టరు."

నిధినిక్షేపాల రహస్యాన్ని బయల్పరుస్తున్నవాడిలా నెమ్మదిగా అన్నాడు కాశిం.

"మామూలా!" లచ్చయ్యగారు 'కొశ్చన్ మార్కు' మొహం పెట్టారు.

"ఆఁ. మామూలేనండీ. ఏదో మీకు తోచినంతిస్తే చాలు. దాగా తింటం యీ అయ్యగారికింకా తెలవదు."

"మామూలేఁవిఁటయ్యా ?"

"అదేనండీ....మామూలే"

కాశిం కొంచెం హెచ్చు స్వరంలో హెచ్చరించేసరికి అర్థమైంది లచ్చయ్యగారికి. తనలో తను 'ఒహో' అనుకుని "అయితే యిప్పుడే యిచ్చిపొమ్మంటావా" అన్నారు.

"అఖ్ఖర్లేదులెండి. ఈ సారి మిమ్మల్ని చూస్తామన్నారని నే చెప్తాలెండి అయ్యగారికి. ఎల్లుండీపాటికి ఎస్టిమేట్లు మీకందుతయ్. ఆఁ....". మాటల్లోనే తన పలుకుబడినంతా చూపిస్తున్న జవాను కాశింను చూసి ఆశ్చర్య పోయారు లచ్చయ్యగారు.

# సొగసైన కురులు



రీటా

ఏపుగా, అందంగా జుట్టును పెంచుతుంది

ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి.

వీటో కంపెనీ, మద్రాసు 1




R-20 TG


"చూడు కాశిం. జీతాలు పుచ్చుకుంటూ మీరు చేయాల్సిన పనికే యిలా మామూలు. మామూలంటే ఎలాగయ్యా ?"

"అదేంటిబాబూ. అలాగంటారు. జీతమని పేరేగానీ వచ్చే నాలుగురాళ్ళు బియ్యం. నూకలకే చాలటం లేదు గదండి. రోజులు మీకు తెలీనివా? ఏదో మీలాంటివారు కని పెట్టుండక పోతే యీ వుద్యోగాలతో బత కటమేనా ?"

"నిజమే కాబోలు" అనిపించింది? లచ్చయ్యగారికి. "సరే వస్తానోయ్. నువ్వుండు" అంటూ అడుగు ముందు కేశారు.

"ఇంతకీ నా మామూలు సంగతేఁవి టంటారు; కాఫీ కన్నా డబ్బుల్లేవయ్యా. ఏదో మీదయ" చేతులు నలుపుకుంటూ వెంబడించాడు కాశిం.

ఒకసారి కాశింను తీక్షణంగా చూసి. చొక్కాగుండీలు వూడదీసి లోపలి జేబులో నుంచి రూపాయినోటు తీశారు లచ్చయ్య గారు.

దాన్నిచూసి కాశిం మొహం కళమార్చు కుంది. "ప్రెసిడెంటుగారూ ఓ హస్తమన్నా లేకుంటే...." అని నసిగాడు.

"పర్వా లేదులే కానీవయ్యా. పనిపూర్త యేలోపల ఎన్నిసార్లు రావాలోకదా. నువ్వా కాగితాలు వచ్చేటట్లుచూడు. నేనెక్కడికి పోతాను. యీ సారి వస్తాగా" అంటూ నడక సాగించారు లచ్చయ్యగారు.

"సరే .... కానీండి. మీ దయ". అని దణ్ణంపెట్టి వెనక్కు తిరిగాడు కాశిం.

లచ్చయ్యగారి రోడ్డు నిర్మాణ వ్యవహారంలో యిది తొలిమజిలీ. తెల్లవారి లేచి నప్పట్నుంచి రాత్రి పడుకోబోయేవరకూ గొడ్డుచాకిరీ చేసే జీతగాడికి కూడా కూలి డబ్బులకు పైన కానీ యిచ్చి ఎఱుగని ఆయన, యిలా మామూళ్ళివ్వటం మొద లెట్టాడనే వార్త యెవరికి ఆశ్చర్యాన్ని కలి గించదు చెప్పండి ? కాశిం మాట్లాడుతూ వుంటే అదంతా సబబే అనిపించిఉంటుంది. అందుకేనేమో ఏటినీరు పల్లానికి పారు తుందంటారు. ఎంతటివాళ్ళయినా అవసరా నికి లొంగక తప్పేదేముంది ?

ఇంటికి చేరుకున్న లచ్చయ్యగారికి ఆలోచనలమీద ఆలోచనలు ముసిరినయ్, ఋణదాతను ముసురుకునే అప్పులవాళ్ళలా.

'కాశింలాంటి వాళ్ళకు యిచ్చేమామూ ళ్ళన్నీ ఏ ఖాతాకు ఖర్చురాయాలి ?' అనేది పెద్ద సమస్యయింది ఆయనకు. రికార్డులో యిలాంటివి రాయటానికి వీల్లేదు. రాయ కుండా చేతిసొమ్ము ఎంతని ఖర్చుపెట్టగలడు తను. ఇలాగైతే తనకొచ్చే ఆదాయం యీ మామూళ్ళకే చాలదు. ఈ ఆపదల్ని మిగతా ప్రెసిడెంట్లెలా తప్పించుకుంటారో తెలుసు కోవాలనుకున్నాడు. తీరాఆపద్ధతితెలుసుకునే సరికి, వెధవది 'కాన్షన్స్' అంటారే. అది అడ్డుతగిలింది. తనకింతవరకూ యితరుల్ని మోసగించి సంపాదించటం, తిమ్మిని బమ్మి చేయటం చేతకాదు. అలాంటివాడికి సంవ త్సరంలో అయ్యే అదనపు ఖర్చులన్నీ చూసుకుని ఏవో నాలుగు పనుల్లో కలిపి రాయటం కన్నా గత్యంతరం లేదని చెప్తే బాధకదూ మరి.

గ్రామస్తుల అవసరంతీర్చటానికి ముందు పని పూర్తయితే తర్వాత చూసుకుందాం యీ విషయాలన్నీ అనుకుని అప్పటికా ఆలోచన విరమించుకున్నారు లచ్చయ్య గారు.

మూడోనాటికల్లా కాశించెప్పిన ప్రకారం వచ్చినయ్ ఎస్టిమేట్లు (రిజిష్టర్ పోష్టులో !)

ఇవ్వడు పోయి ఆ ఆఫీసర్ని "వారం క్రితమే పంపానంటిరే" అని అడిగితే ఏఁవంటాడో' అనిపించింది లచ్చయ్యగారికి అంతలోనే "ఆఁ ఏఁవంటాడు. మొహం మాడదూ...." అనిపైకే అనుకునిసంతృప్తి పడ్డాడు సన్నని నవ్వుతో.

"ఏఁ వీఁటి లచ్చయ్యబావా. ఏదో నీలో నువ్వే నవ్వుకుంటున్నావ్" అంటూ తయా రయ్యాడు సుబ్బయ్య.

"ఆఁ. ఏంలేదు సుబ్బయ్యా. రోడ్డు పను లకు ఎస్టిమేట్లు చేయించాను. పెద్దింజనీరు గారి ఆఫీసుకు పోయి అప్రూవు చేయించుకు రావాలి....ఏం నువ్వూ వస్తావాయేం. నాకూ బొత్తిగా వ్యవహారం అర్థం కావటంలేదు. ఎట్టయినా నీబుర్ర కాస్త పెద్దదిగందా." అన్నారు లచ్చయ్యగారు, కొయ్యకుర్చీలో పైకి జరిగి.

"ఇదిగో చూడు బావా. రావటానికి నాకేం అభ్యంతరంలేదు. కాకపోతే మామూలు ఖర్చులు నువ్వే భరాయించాలి. ఆనక నీ యిష్టం. అంత్యనిష్ఠూరం కంటే అది నిష్ఠురం మేలని యిప్పుడే చెప్తున్నా" నిర్మొహ మాటంగా చెప్పి చుట్ట కొరికి తుపుక్కున వుమ్మాడు సుబ్బయ్య.

"అరి నీ దుంపతెగ. నీకూ మామూలే!" అనిపించి ఆశ్చర్యంగా సుబ్బయ్య వైపు చూశారు లచ్చయ్యగారు.

"అవునుమరి. మామూలు విషయాలకు ముసుగులో గుద్దులాటంటే నాకసలే గిట్టదు" కనుబొమ్మ లెగరేశాడు సుబ్బయ్య.

ఒక్క క్షణమాగి నెమ్మదిగా అడిగారు లచ్చయ్యగారు, "అయితే సుబ్బయ్యా, ఈ మామూలు ఖర్చులన్నీ ఏ ఖాతాలో రాయా లంటావ్ ?"

"ఏ ఖాతాలో రాయాలో తెలీకపోతే పెద రావూరు ఖాతాలో రాయిబావా?" హేళనగా అని నవ్వాడు సుబ్బయ్య.

ఈ మాటలకి మన ప్రెసిడెంటుగారికి చిరాకూ వేసింది. కోపమూ వచ్చింది "ఏ సలహా బాగుంది కాని. ప్రొద్దున్నే యిటే వచ్చినట్లున్నావ్ కాస్త కాఫీ తెప్పించనా సుబ్బయ్యా. తాగి పోదువుగాని. అఁహఁ ఫర్వాలేదులే. పెదరావూరు ఖాతా వుండనే వుందిగా. అలాంటిఖర్చులకి"అన్నారు.

సుబ్బయ్య మొహం మాడ్చుకుని వెళ్ళిపోయాడు.

● ● ●

తన మామూలుఖర్చులక్రింద. ఆఫీసులో మామూలు ఖర్చులక్రింద పాతికరూపాయలు భద్రంగా కాగితంలో పొట్లాం కట్టుకున్నారు లచ్చయ్యగారు. దాన్నిలోపలి జేబులోపెట్టుకుని, పై చొక్కా బొత్తాములు ఒకటికి రెండు సార్లు జాగ్రత్తగా చూసుకుని మళ్ళీ పట్నానికి బయల్దేరారు. ఇతః పూర్వం వారు వెళ్ళిన పట్నమొక తాలూకా కేంద్రమైతే. ఈ పట్నం జిల్లా ముఖ్య పట్టణం.

పెద్దింజనీరుగారి ఆఫీసులోకూడా జవానే విషయాలన్నీ వివరించాడు లచ్చయ్యగారికి. పని త్వరగా పూర్తి చేసుకుని పోవాలనుకుంటే. నెఱవేర్చాల్సిన కనీస కర్తవ్యాల్ని జాగ్రత్తగా విన్నారు లచ్చయ్యగారు.

తత్ సందర్భంలో బయల్పడిన గొప్ప విశేషమేమిటంటే - ఏ పని జరగాలన్నా ఆఫీసులోఫైళ్ళు ఒకచోటినుంచీ మరోచోటికి జరగాలనీ. అలా జరగటానికి ముందు లాగుడో, వెనుక తన్నుడో వుండాలనీను.

ఓహో ....!

మీరు సాహిత్య ప్రియులా.... !

అయితే ఇదిగో మీ ప్రేయసి !

దీనిపేరు జ్యోత్స్న. ఇది మీకు రకరకాల కథలు, వింత వింత విషయాలు చెబుతుంది, పాటలు పాడుతుంది. జోక్స్ వేసి నవ్విస్తుంది. ఒకటేమిటి—మీకు కావలసిన విషయాలన్నీ చెప్పగల జ్ఞానసంపన్నురాలిది.

ఏప్రిల్ నుండి ప్రతినెలా ఇది మీదగ్గరకు వస్తుంది. మీరు దీన్ని తప్పకుండా ప్రేమిస్తారు. మీరేచూస్తారుగా....

మీ జ్యోత్స్న వుండే చోటు
18-4-699/2 అలియాబాద్
హైదరాబాద్.

ఈ పారిభాషిక పదాలకర్థం తెలియక తెల్లమొహం వేసిన లచ్చయ్యగారిపై కొన్ని లీటర్ల సానుభూతి ప్రదర్శించి. వాటి అర్థం వివరించాడు సదరు జవానే.

ముందు లాగుడంటే యీ 'మామూలు' తాడును పేనటమట. వెనక తన్నుడంటే పలుకుబడి పదికట్టు రాళ్ళతో మొట్టటమట. ఈ రెంటిలో ఏ పద్ధతీ యెరగని వ్యక్తులకు సంబంధించిన కాగితాలు ఏ ఆఫీసులోనూ అరంగుళం మేర జరగవనేది యీ (కలి) కాలంలోని సూత్రమట. చూశారామరి ! ఇంతకుపూర్వం లచ్చయ్యగారికి తెలియని విషయాలెన్ని వున్నాయో యీ వ్యవహారాలలో !

జవాను తెలియజేసిన విషయాలన్నీ విని బిత్తరపోయి. తత్తరపడి కుండలోనీళ్ళసత్తు గ్లాసెడు త్రాగి తెప్పరిల్లుకున్నారు లచ్చయ్యగారు. మరోమారు త్రాగాలనిపించింది కాని, కుండలో నీళ్ళులేవు. 'ఈ మామూళ్ళ'కు పోయాలంటే. డబ్బుకూడా అంతేకాబోలు!

ఇంతకీ ఇంజనీరుగారి ఆఫీసులో లచ్చయ్యగారి కాగితాలు అన్ని రకాలైనా ముద్దర్లు గ్రుద్దించుకోవాలంటే. యమకింకరుల్లాంటి నలుగురి బల్లలమీద నుంచి జరగాలని తెలిసింది.

ఆ ఆఫీసంతా పరమపద సోపానపటంలా కనిపించింది ఆయన గారికి. ఆట పూర్తిచేసుకుని బయట పడాలంటే ఎన్ని పాముల్ని దాటాలి! దానికి తోడు నిచ్చెనలేవీ లేవు.

అందులో మొదటి వ్యక్తి - అదేదో నోరు తిరగని పేరు. ....ఏదో 'మన్న'ట. లచ్చయ్యగార్ని ఆయన దగ్గఱ కూర్చోపెట్టాడు జవాను. ప్రొద్దున పదిన్నరనుంచి 'సజ్జెక్టు'అని రాసి, అలాగేవుంచినడ్రాఫ్టుల్ని ప్రక్కకి నెట్టి, ఆపద్బాంధవుడైన శ్రీమహావిష్ణువును చూసిన గజేంద్రంలా, లచ్చయ్యగారిని చూశారు 'గుమాస్తా' ముసుగులో దాక్కున్న, చాలీచాలని జీతంగాళ్ళు.

సదరు 'మన్న'గారేవేవో పెద్ద పుస్తకాలుతిరగేసి, ఎన్నిమేట్లమీద అక్కడక్కడా ఎఱ్ఱసిరా మరకలు చేసి ముద్దర వేశారు. ఈ శుభ సందర్భంలో లచ్చయ్యగారి చొక్కా అడుగు జేబులోని పొట్లంలో దాక్కున్న పదిరూపాయల కాగితానికి స్థానచలనం కలిగి, బల్ల అడుగునుంచి సదరు ఉద్యోగి పంట్లాం జేబులోకి దూరింది.

ఈ కర్మకాండ జరిగేసరికి 'లంచి' టైమయింది.

'కాఫీ తాగొద్దామండీ' అన్న ఉద్యోగుల ఆత్మారాముళ్ళ ఆర్తారావాల నాలకించినవాడై లచ్చయ్యగారు వెంట ఆరుగురు వ్యక్తులు తోడురాగా కాంటీన్‌కు బయల్దేరారు. ఆముదం త్రాగిన మొహం పెట్టుకుని. కాంటిన్‌లో ఉద్యోగుల 'విట్'లకు మధ్యమధ్య 'అహహ' అంటూ తెచ్చికోలు నవ్వును ప్రదర్శించలేక ఆయనగారు యమబాధ పడ్డారనే చెప్పాలి. అర్ధగంట గడిచేసరికి మూడు మూళ్ళ (3—33) సంఖ్య కలిగిన బిల్లు లచ్చయ్యగారిని వెక్కిరిస్తూ వారిముందు ప్రత్యక్షమైంది. ఐదురూపాయల కాగితంతీసి ప్రక్కనేవున్న హోటల్ మేనేజరు కిచ్చారు బిల్లుతోసహా. ఆశాస్త్రీ చిల్లర ఇచ్చేలోపుగానే'బ్రమ్మయ్యా! ఆచిల్లర తీసుకుని సిగరెట్లు. కిళ్లీలూ పట్రావోయ్" అని లోపల్నుంచి కేక. లచ్చయ్యగారాధ్వన్యనుకరణకు ప్రక్కకు తిరిగేలోగా బ్రమ్మయ్య నాబడు జవాను చిల్లరతీసుకోవడమూ అయిపోయింది. బయటకువెళ్ళటమూ అయిపోయింది.

కాస్త్రీలన్నీ సీటల్లోకిచేరుకుని 'ఉస్సుర'ని ధుస్తాయానం తీర్చుకోవటం మొదలెట్టాయి.

ప్రెసిడెంటుగారి గుండెల్లోదడ ప్రారంభమైంది. తెచ్చిన డబ్బు ఐపోతున్నదికాని. పని కావటంలేదనే బెంగ. రాత్రికి వుండాల్సి వస్తే ఎలా అన్న భయం-ఆయన్ని వుక్కిరి బిక్కిరి చేస్తున్నై.

మరో అర్థ గం ట గడిచేసరికి మరో యిద్దరు గుమాస్తాల దగ్గరనుంచి విముక్తి పొందినై కా గి తా లు. జవాను సలహా ప్రకారం వారిద్దరికీ కలిపి మరోహస్తం చెల్లించుకున్నారు 'మామూలు' క్రింద - వారు అభ్యర్థించకుండానే. అందుకేఆయన్ని ఆపద్బాంధవుడిగా 'ట్రీట్' చేశారు గుమాస్తాలు!

ఇక్కడ ప్రారంభమైంది లచ్చయ్యగారి చిక్కు. నాలుగో కింకరుడు లచ్చయ్యగారి జేబు ఖాళీకావటం పసికట్టాడో యేమో, మామూలు చేతిలో పడితేనేగాని. కలంచేత పుచ్చుకోనని మొండి కేశాడు. లచ్చయ్య గారేమో తన బాధ తను వెళ్ళబోసుకున్నాడు.

"అదిగాదండి. ఊరికే 'సైడ్ ఇనిషల్స్' వేసే బచ్చాగాళ్ళందరికీ ముందుగా జమ కట్టి, అసలు పనిచేసే వాడికి నాకే లోకరా కొస్తే ఎలాగండి. పైగా పిల్లాడికి పుస్తకాలు కొనాలి కూడా యివాళ. ఇదేం లాభం లేదండీ ప్రెసిడెంటుగారూ. అసలు లోకమే యిలాగుందిలెండి...." అని సదరు నాలుగవ శాల్తీ తన ఆవేదనని వెళ్ళబోసుకుంది రుద్ధకంఠంతో.

ప్రెసిడెంటుగారు చేసేదిలేక బయట కొచ్చి "అన్యథా శరణంనాస్తి...." అని జవాన్ని సహాయం కోరారు.

అతనేం తక్కువ తిన్నాడ్రా "సరిసరి. ఇది మరీ బాగుంది. అసలు వాణ్ణి నాకే లేకుండా వాయిదావేస్తున్నారే. ఇలా చేస్తారను కుంటే యింతెందుకు చెప్పేవాణ్ణి. చేసేవాణ్ణి." అని వొంటి కాలుమీదలేచి, ఒక మార్గం సూచించాడు. "డబ్బు పుచ్చుకుని మళ్ళీ రేపురా"మ్మని.

గత్యంతరం లేని పరిస్థితులు సంభవిస్తే ఎవరైనాఏంచేయగలరు చెప్పండి? కర్తవ్యం తోచక దిగులుపడి కొంపకు చేరారు లచ్చయ్యగారు.

మోకాలు లోతు బురదరోడ్డు మీదే నడవటానికి అలవాటు పడిన లచ్చయ్యగారు ఎట్టకేలకు యీ 'మామూలు'కార్యక్రమానికి దాసులై రోడ్డు పని ప్రారంభించారు. రాత్రింబవళ్ళు లారీల్లో క్వారీల చుట్టూ తిరిగి సరుకంతా రోడ్డుమీదికి తోలించారు. అప్పటికి చేతిలో డబ్బు అయిపోవటంతో 'పార్టు బిల్లు' కోసం బయల్దేరారు. మళ్ళీ 'మామూలు' కథ మామూలే కదా! ఈసారి పూర్వం కన్నా పెద్ద మొత్తాలు వదిలినయ్. ఎందువల్లనంటే జీపు డ్రైవర్ల దగ్గర్నుంచి. పెద్ద పెద్ద ఘటాల వరకూ తృణంకాకుండా పణం సమర్పించుకోవాల్సి వచ్చింది. అదీ కాక మరో రెండు ఆఫీసుల బెడద ఎక్కువైంది. అందులో వొకటి ప్రభుత్వంవారి కోశాగారపు కార్యాలయం. ఇక్కడ మరో రకం'మామూలు'ను చవిచూశారు లచ్చయ్య గారు. తను తీసుకు పోయిన బిల్లు మీద పూరికే ఆఫీసు ముద్ర కొట్టినందుకు జవానుకు మామూలు. సొమ్ము చెల్లించమనిరాసిన గుమాస్తాకు వరహా మామూలట. ఇక మూడవశాల్తీ ఆఫీసరుఘాయాలోకే వస్తాడు. ఆయనగారి 'మామూలు' కేవలం ధనరూపం లోనేకాకుండా.మరేవస్తురూపంలోనైనావుండ వచ్చునట. అందుకవిహారి మామూలుకోర్కె "ఇంటిముందు బురద యెక్కువగా వుంటున్నది. ఒక అరలారీ కంకర సప్లయి చేయండి" అనేది.

దీనికి కాలవ్యవధి వుండికదా అని అర్ధాంగీకార సూచనగా మౌనంతో బయట పడ్డారు లచ్చయ్యగారు.

పోతే రెండవ ఆఫీసు 'బ్యాంకు'. ఇక్కడికి మాత్రం ఈ జాడ్యమింకా వ్యాపించక పోవటంతో, ఒక గంట ఆలస్యమైనా, సవ్యంగా సొమ్ముతీసుకుని యింటికి చేరారు లచ్చయ్యగారు.

ఆరోజు రాత్రి.... —.

ఆరుబయట పండువెన్నెల్లో పడుకున్న లచ్చయ్యగారి కళ్ళముందొక పెద్ద భూతం నాట్యమాడసాగింది. తను యింతవరకూ (సొంతఖర్చులుకాకుండా)ఖర్చుపెట్టినసొమ్ము అక్షరాలా పదిహేనువందల అరవైమూడు రూపాయల అరవైవొక్క నయాపైసాకాగా, తన చేతికి వచ్చిన సొమ్ము పదకొండు వందల తొంభైరూపాయల డెభైఒక్క నయాపైసా మాత్రమే. ఈరెండంకెలతేడా - మూడు వందల డెభైరెండు రూపాయల తొంభై నయాపైసలే. యిప్పుడాయన ముందున్న పెనుభూతం.

"మొత్తం రోడ్డుపనిలో మూడవవంతు ముగియకముందే యిలావుంటే. పూర్తయే సరికి చేతిసొమ్ము యెంత వదుల్తుందో?."

ఈ ఆలోచన కలిగేసరికి శరీరమంతా చెమటలుపట్టింది. లేచి కూర్చుని పైపంచెతో మొహం తుడుచుకున్నారు.

ఇంతలో నెమ్మదిగా ప్రవేశించాడు సుబ్బయ్య. "ఏం లచ్చయ్య బావా పడుకున్నట్టున్నావే?" అనుకుంటూ.

"ఊఁ" లచ్చయ్యగారు నీరసంగా అన్నారు.

"ఏంటి బావా, సంగతులు?"- సుబ్బయ్య అరుగుమీద చతికిలబడుతూ ప్రశ్నించాడు.

"ఏమున్నయ్ సుబ్బయ్యా. రోడ్డుపనిలో యిప్పటికప్పుడేనాలుగొందలునష్టమొచ్చింది. హీనస్వరంతో విచార్యంగా అన్నారు లచ్చయ్యగారు.

"అంతే బావా. మోసేవాడికి కానీ తెలీదు బరువు" అని ఒక్క క్షణం తటపటాయించి "సరే గానీ బావా. మా పెద్దోడు ఆ మెట్రిక్ కాస్తా గట్టెక్కాడు గందా. ఏదో చేతికింద కొస్తాడని చూస్తున్నా. మన సమితిలో ఖాళీవుందట. కాస్త ఆ ప్రెసిడెంటుగారికిచెప్పి సాయం చెయ్యాలి బావా" అంటూ వచ్చిన పనిని వెళ్ళబెట్టాడు సుబ్బయ్య.

కొద్దిసేపు ఆలోచించారు లచ్చయ్యగారు చివరికెలాగో అన్నారు - మాటలుకూడ బలుక్కుని. "చూడు సుబ్బయ్యా. చేతనైన సాయం చేయటానికి నాకేం అభ్యంతరం లేదు....కాని....

"కానీ ఏంటి? చెప్పుబావా!"

"నా మామూలు నువ్వే భరించాల్సి వుంటుంది, అనక నీ యిష్టం. అంత్య నిష్ఠూరం కంటే ఆది నిష్ఠూరం మేలుకదా అని ముందే చెప్తున్నా" అంటూ మంచం మీద వాలారు లచ్చయ్యగారు.

"అబ్బ! ఎంత 'మామూలు'గా నామాట నాకు అప్పజెప్పాడు లచ్చయ్య బావ!- అనిపించిందేమో సుబ్బయ్యకు? అలా అనిపించటం కూడా మామూలే మరి!

□□□

